

హుజూరాబాద్‌టౌన్: కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ బండ శ్రీనివాస్



హుజూరాబాద్‌టౌన్: పట్టణంలోని జూనియర్ కళాశాలలోని 48వ బూత్ వద్ద ఉదయం లైన్‌లో నిల్చున ఓటర్లు



వీణవంక: శ్రీరాములపేటలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరిన మహిళలు

# ప్రశాంతంగా పోలింగ్

- హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కేంద్రాల వద్ద ఓటర్ల బారులు
- వీణవంకలో ఓటేసిన బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట: కోరపల్లిలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న అన్నాచెల్లెలు




హుజూరాబాద్‌టౌన్: 36వ బూత్ వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డితో ఫొటో దిగిన ఓటర్లు



హుజూరాబాద్‌టౌన్: పట్టణంలోని బాలికల పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి నమస్కారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి



హుజూరాబాద్‌టౌన్: ఓటుహక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ దంపతులు

హుజూరాబాద్ టౌన్/ రూరల్/ జమ్మికుంట/ఇల్లందకుంట/ వీణవంక, నవంబర్ 30: హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో 305 పోలింగ్ బూత్‌లు ఉండగా, సాయంత్రం ఐదు గంటల వరకు 70.23శాతం పోలింగ్ జరిగినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు. కాగా, 5 గంటల వరకు లైన్‌లో ఉన్న వారికి ఓటు వేయడానికి అధికారులు అవకాశం ఇవ్వడంతో 6:30 గంటల వరకు కూడా పోలింగ్ జరుగుతూనే ఉంది. పోలింగ్ సమయం ముగిసే వరకు పోలింగ్ బూత్‌లలో వందల మంది ఉండడంతో అధికారులు వారికి ఓటు వేయడానికి అవకాశం ఇచ్చారు. హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని 19 గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగాపూర్‌లో మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో, మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. క్రమక్రమంగా పెరుగుతూ పోతున్నది. మధ్యాహ్నం తర్వాత ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీశారు. 5 గంటల తర్వాత పోలింగ్ స్టేషన్ ఆవరణలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును వినియోగించుకునే అవకాశం ఉంది. దీంతో రాత్రి పొద్దుపోయేంత వరకు ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ కొనసాగనున్నది. పూర్తి పోలింగ్ శాతం విడుదల కావడానికి సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. కాగా, ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న–కోటి, కౌన్సిలర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆయా వార్డుల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఎన్నికల సమయంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. అంతేకాకుండా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల్లో పోలింగ్ అంశాలను చర్చించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి పరిశీలించారు. హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, జమ్మికుంట సీఐ బర్పాటి రమేశ్, రూరల్ సీఐ కిశోర్, తదితరులకు తగు సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అన్ని వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.



సైదాపూర్: రాయికల్‌లో ఓటేవేసేందుకు వీల్‌చైర్‌పై వస్తున్న వృద్ధురాలు

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సాఫీగా సాగింది. మండలంలో మొత్తం 41 వేల ఓటర్లు ఉండగా, 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి–శాలినిరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకోగా, హిమ్మత్‌నగర్ గ్రామంలో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ –శ్వేత దంపతులు, దేశాయిపల్లిలో ఎంపీపీ ముసిపట్ల రేణుక–తిరుపతిరెడ్డి, ఎలుబాకలో జడ్పీటీసీ మాడ వనమాల–సాధవరెడ్డి, పోతిరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్‌రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట భద్రత కల్పించారు.

**బీఆర్ఎస్ నాయకులు సంబురాలు**

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 30: నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో తమకు విజయం తథ్యమని గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గులాబీ శ్రేణులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక–శ్రీనివాస్, కౌన్సిలర్లు మక్కపెల్లి కుమార్‌యాదవ్, తాళ్లపెల్లి శ్రీనివాస్‌యాదవ్, అపరాజ ముత్యంరాజు, సోషల్‌మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, సామల రాజారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఇసాక్, బీఆర్ఎస్ నాయకులు వర్దినేని రవీందర్‌రావు, పంజాల కుమారస్వామి, కొలిపాక అజయ్, కొలిపాక సమ్మయ్య, విక్కీ, జాన్ ఫాస్టర్, రమేశ్‌యాదవ్, విడపు రాజు, చాందా గాంధీ, సంపంగి మైకెల్, ఎం రమేశ్‌యాదవ్, మొలుగు శ్రీనివాస్, బోల్ల రమేష్, లడ్డు భాయ్, జె భాస్కర్, బత్తుల సమ్మయ్య, భాస్కర్ చారి, భూసారపు సంతోష్ పాల్గొన్నారు.

**సైదాపూర్‌లో..**

సైదాపూర్, నవంబర్ 30: హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని సైదాపూర్ మండలంలోని 26 గ్రామాల్లో 42 బూత్‌లలో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. దుద్దనపల్లిలో ఓటింగ్ సరళిని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ పరిశీలించారు. కార్యకర్తలతో మాట్లాడి ఓటింగ్ వివరాలను తెలుసుకున్నారు. ఎలబోతారం, దుద్దనపల్లి గ్రామాల్లో కార్యకర్తలతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పెర్కపల్లి, ఎలబోతారం గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను ఎన్నికల అబ్జర్వర్ జయశ్రీ పరిశీలించారు.



వీణవంక: దేశాయిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ రేణుక-తిరుపతిరెడ్డి



జమ్మికుంట: కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు



జమ్మికుంట: ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సీపీ అభిషేక్ మహంతి



ఇల్లందకుంట: ఓటు వేసేందుకు వృద్ధుడిని తీసువస్తున్న పోలీసు సిబ్బంది



సైదాపూర్:బొమ్మకల్‌లో పోలింగ్‌కేంద్రం వద్ద ఓటర్లు



హుజూరాబాద్‌టౌన్: సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు




ఇల్లందకుంట: ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు